3. [1]సార చరిత్రో – దారుఁడు [2]పాతక – ధీరుఁడు [3]శుద్ధా – చారుండితఁడని ॥జేరి॥
4. దేవుని కొమరుఁడు – [4]ధీవిస్తారుఁడు – [5]సేవ కావనుఁడు క్షేమకరుండని ॥జేరి॥
5. యేసుని వారల – [6]నీశుఁడు మన్నన – జేసి తప్పు క్షమ – చేయునుగానఁ ॥జేరి॥
6. మరణము నొందిన – నరులను గృపఁ [7]గ్ర – మ్మరఁ బ్రతికించిన – [8]మహిమోజ్వలునిఁ ॥జేరి॥
7. పలు దయ్యంబులఁ – బారఁదరిమి రో – గుల రక్షించిన – [9]మలినాపహునిఁ ॥జేరి॥
8. జను [10]లచ్చెరు వొం – దను మూఁగకు నో – రును గన్నులు [11]చీఁ – కునకిడినాఁ డని ॥చేరి॥

– కాజా అనంతము

## 86 యేసున కేమి సమర్పించుదును?

రా – ఆనందభైరవి తా – అట

ఏమి నేను సమర్పింతు – యేసూ – యెట్లు నిన్ను స్తుతియింతు = ఏమి సమర్పింతు – హీనుఁడ నగు నేను – గామితార్థము లెల్ల – గలుగఁజేయు నీకు ॥నేమి॥

1. నేను మార్గముఁ దప్పియుండఁగ – నన్ను – నీవు కంటివి కరుణ నిండఁగ = దీనపాపులను – దృఢముగఁ బ్రోవను – దాన మిచ్చితివి – తనర నీ ప్రాణము ॥నేమి॥
2. అందరి కొఱ కీవు తెచ్చిన – మిగుల – అందమైన నిత్య రక్షణ = అంది నిన్ను వినతి – పొందుగఁ జేసెద – నొందు మా నా నుతి – నుత్తమ ప్రభు క్రీస్తు ॥ఏమి॥

---

[1]మంచి చరిత్రగలవాఁడు. [2]పాపమును జయించువాఁడు. [3]పరిశుద్ధమైన గురువు. [4]మిక్కిలి జ్ఞాని. [5]సేవకులను రక్షించువాఁడు [6]దేవుఁడు [7]తిరిగి. [8]మహిమతో ప్రకాశించుచున్నవాని. [9]పాపమును పోగొట్టువాని [10]ఆశ్చర్యము [11]గుడ్డి.



3. నీ యందే యానంద మొందఁగ – యేసు – నీదైన యాత్మ నాకందఁగ = జేయు మంచు నీకుఁ జేసెదఁ బ్రార్థన–నాయందు దయచేసి – నా మనవి నాలించు ॥మేమి॥
4. నేను జేసిన యఘము లెల్లను – గర్త – నీ యెదుటఁ దలంచు కొందును = నేను సిగ్గు నొంది – నిజముగఁ గుందుచు – నేను వేఁడుకొందు – నీ క్షమాపణ కొరకు ॥నేమి॥
5. నన్ను నీవు స్థిరపరచుము – కర్త – యన్నిట నను బలపరుచుము = తిన్నని మార్గమున – దృఢముగ నేగుచు – నిన్ను నే స్తుతియింతు – నిండుగ నెల్లప్పు ॥దేమి॥

– పులిపాక జగన్నాథము

## 87 క్రీస్తుకు నమోనమః

రా – శంకరాభరణము తా – అట

1. సర్వ లోక సం పూజ్యా – నమోనమో – సర్వ జ్ఞాన సంపూర్ణా – నమోనమో – సర్వ సత్య సారాంశా – నమోనమో – దేవా గావో ॥
2. దీన భక్త మందారా – నమోనమో – దోష శక్తి సంహారా – నమోనమో – దేవ యేసావతార – నమోనమో – దేవా గావో ॥
3. దేవలోక ప్రదీపా – నమోనమో – భావలోక ప్రతాపా – నమోనమో – పావనాత్మ స్వరూపా – నమోనమో – దేవా గావో ॥
4. వేదవాక్యాదర్శ మీవె – నమోనమో – వేద జీవమార్గం బీవె – నమోనమో – వేదవాక్కును నీవే – నమోనమో – దేవా గావో ॥
5. శాపగ్రహివైతివి నాకై – నమోనమో – ప్రాణత్యాగివైతివి. నాకై – నమోనమో – ప్రాయశ్చిత్తమైతివి నాకై – నమోనమో – దేవా గావో॥

– చెట్టి భానుమూర్తి

## 88 యేసును స్తుతించుట

రా – కానడ తా – ఆది

నమో యేసునాథా – నాథా – నమో జీవనాథా = సమాన విరహిత సనాతనాత్మా – సమున్నతోజ్వల ప్రశాంత ధామా ॥నమో॥